## అడల్ట్స్ ఓన్లీ!

# ట్రూ లవ్

అగస్త్యప్రగడ హేమంత

గుమ్మం దగ్గర అలికి కావడంతో...ఆలో చనల్లోంచి బయటపడి లతిప్పి చూసింది తుషార.

ఎదురుగా...గుమ్మానికి జాన్ని ఆన్చి... చేతులు దండకట్టుకుని...చిలిపి గా.. సూటిగా.... ఆమెనే కళ్లార్పకుండా చూస్తూ... అతన

తుషార తన కళ్లని తనే నమ్మలే పోయింది. అతను..ఇంత తొందరగా వచ్చి తన ముందు వా పోతాడని ఊహించ లేదు.

''విరూప్...'' సంభ్రమంగా పిల్చిం పిలుపువిని ...''నేనే! నీ విరూప్ని...'' అన్నట్టుగా చిన్నగా తల కించాడతను.

కూర్చున్న చోటునుంచీ దిగ్గున లేచి ఒ అంగలో అతన్ని సమీపించింది. నిజానికి అతన్ని చూడగానే వ్వున ఎదురెళ్ళి, లతలా అల్లుకుపోయి, గువ్వలా అతని గు డెల్లో ఒదిగిపో వాలన్నది ఆమె కోరిక. ఆ కోరికే ఆమెని అంతగా తొందరపెట్టింది.

కానీ...అంతలోనే...ఏదో తెలియని భయం, సంకోచం...అతన్ని సమీపించిన క్షణంలో తాను ఆడపిల్లనన్న జ్ఞాపకం ...ఆమె ముందరికాళ్ళకు బంధాలయ్యాయి.

అందుకే...దగ్గరగా వెళ్లి కూడా, క్షణాల్లో తనని తాను కంట్రోల్ చేసుకుని...దూరంగా జరిగింది.

''లోపలికిరా!''ఎదలోతుల్లోంచి ఎగదన్నుకొస్తున్న సంతోషాన్ని అదిమిపెడుతూ ఆహ్వానించింది.

ఆమె పిలుపునందుకుని లోపలికి నడి డతను.

''కూర్చో!'' అక్కడే ఉన్న కుర్చీని చ ం చింది.

ఆమె తనని 'హాల్లో' ఉన్న కుర్చీలో కు ప్పె మనేసరికి అతను 'చాలా' నిరాశపడ్డాడు.

విరూప్ది ఎదురిల్లే..అందువల్లనే ఎదు టి అబ్బాయిగా తుషార మదిలోకి చాలా తేలి ప్రవేశించగలి గాడు విరూప్. అది కూడా ఆమె ఇచ్చిన ఆ హ్వానంతోనే!

తుషార లాంటి అందమైన అమ్మాయి వంత తానుగా అతన్ని ఇష్టపడడం...విరూప్కి చాలా ఆన న్నిచ్చింది.

అప్పట్నించీ...అడపదడపా...అక్కడా క్కడా కలుసుకుంటూ..ఒకటీ, అరా గంటలు మాట్లాడ ంటూ కళ్ళతోనే ఆరాధించుకుంటూ గడిపేస్తున్నారు.

నిజానికి ఏకాంతంలో ఆమెతో కలిసి ుడల్లా అతని మదిలో...ఆమెకి దగ్గరగా కూర్చోవాలనీ, ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకోవాలనీ... తుషార పెదవుల మీదా, బుగ్గలమీదా తియ్యగా, వెచ్చగా చుంబించాలనీ... ఇలా ఎన్నెన్నో కోరికలు కలిగేవి.

కానీ తుషార మాట్లాడే పద్ధతి, ఆమె రిజర్వ్డ్‌నెస్...ఇవన్నీ చూస్తుంటే ఆ కోరికలని బయటపెట్టడానికి ధైర్యం చాలేది కాదు.



మాటల్లో సైతం పొరపాట్న కూడా ఎక్కడా తను నోరుజారేది కాదు.. మాటలతో అతన్ని రెచ్చగొట్టేది కాదు.

అలాంటి తుషార ...అంతకు ముందురోజు సాయంత్రం కలిసినప్పుడు చెప్పింది...''అమ్మా నాన్న రేపు ఊరెడుతున్నారు. ఇక ఇంట్లో నేను తప్ప ఎవరూ ఉండరు. నువ్వు మా ఇంటికి రా! నీతో ఏకాంతంగా చాలా మాట్లాడాలి'' అని.

ఆ కాస్తకే అతనికి ఏనుగెక్కినంత సంబరం వేసింది. ఏకాంతంలో...తుషారతో కలిసి...ఏవేవో లోకాల్లో విహరిస్తున్న అనుభూతి కలిగింది. హుషారొచ్చింది. ఉత్సాహం వేసింది.

ఆ క్షణం నుంచీ ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా అని చూశాడు. తెల్లారింది. తుషార తల్లీ తండ్రీ ఎప్పుడెప్పుడు గుమ్మం దిగి ఆటో ఎక్కుతారా అని చూశాడు.

ఆటో వచ్చింది. వాళ్లు వెళ్లారు.

అంతే! ఎవ్వరూ చూడకుండా..క్షణం ఆలస్యం చెయ్యకుండా తుషార ఇంట్లోకి వచ్చేశాడు. తీరా వచ్చాకా...ఆమె తనకి ఎదురొచ్చి అల్లుకుపోవడం... తన చెయ్యి పట్టుకుని వాళ్ల బెడ్‌రూంలోకి తీస్కెళ్ళి మంచం మీద కూర్చోపెట్టడం లాంటివేమి చెయ్యకపోవడం..అతనికి ఏదోలా అనిపించింది.

ధైర్యం చేసి...''మీ ఇంట్లో ఎవరూ లేరుకదా! లోపలగదిలో కూర్చుని మాట్లాడుకుందాం'' అని అడగాలనుకున్నాడు.

మొహమాటం అనిపించి ఆగిపోయాడు. గట్టిగా నిట్టూర్చి కుర్చీలో కూర్చున్నాడు.

"ఏం తాగుతావ్? కాఫీ..టీ..హార్లిక్స్..." అతను కూర్చోగానే అడిగింది.

"ఏదో ఒకటి..." చెప్పాడు.

నిజానికి అతను అవేవీ తాగడు. పాలు తప్ప!

"సరిగ్గా చెప్పు! ఏం తాగుతావో!" ఆమె రెట్టించింది.

ఆ రెట్టింపుతో అప్పటివరకూ అతన్లో ఉన్న మొహమాటం ఎగిరిపోయింది.

"ఆ మూడు తప్ప ఇంకేదైనా సరే!"

"యూ మీన్...పా..లు!"

"అవే"

"చెప్పొచ్చుగా!"

"నువ్వు అపార్థం చేసుకుంటావేమోనని!" అన్నాడు, ఆ అనడం కూడా అదోలా...ఏదోలా..అన్నాడు.

## ప్లాస్టిక్ సోయగం



నర్వం ...స్టిక్ మయమైపో...న్న రోజులివి. ...కి తగ్గట్టుగా ఫొటో...ని ఈ సుందరిని చ...డండి. బెర్లిన్‌కు చెం...న ఈ అమ్మడు స...ర్ ఫెస్టివల్ కో... ప్లాస్టిక్ దుస్తు... ధరించి పోజి...ంది. ప్రముఖ మ్యూ... డియా డిజై... దొడి, ఫ్లోరి ...యిన్ స్పెన్‌బర్గ్‌లు ... డ్రెస్‌ను డిజై... చేశారు. ఈ ...స్టివల్ లో ప్లాస్టిక్ దు...స్తులు ప్రత్యేక ఆకర్ష...గా నిలిచాయట.

అతను ఊహించినట్టే ఆమె ముఖం సిగ్గుతో ఎర్ర...ంది. చటుక్కున అతని ముందు నుంచి లేచి వంటింట్లోకి ...రుగుతీసింది. ఐదు నిమిషాల తర్వాత పాలగ్లాసుతో తిరిగొ...ంది. పాలు అతనికి అందించింది. అప్పటికీ్కూడా అమె ము...ం లోని ఎర్రదనం పోలేదు.

"పాలు నీకేవీ?" మాట మార్చాడు విరూప్.

"నాకొద్దు" చెప్పింది.

ఆ మాటతో అతని మెదడులో మెరుపులా మెరిసి...ో ఆలోచన. 'ఈ అవకాశాన్ని ఏదోలా సద్వినియోగం చేసుకో!' కుర్రమన... విరూప్‌ని తొందరపెట్టింది.

"నేను ఒక్కణ్ణే తాగితే ఏం బావుంటుంది? ఇవే ఇద్దరం షేర్ చేసుకుందాం!" అన్నాడు.

అతనలా అడిగిన తర్వాత ఆమె కాదనలేకపోయింది.

"ఉండు. ఇంకో గ్లాస్ తీసుకొస్తాను" అంటూ లోపలికి కదలబోయింది.

అతను చప్పున రియాక్టయ్యాడు.

"వేరేది ఎందుకు? ఒకే గ్లాసులో పాలుపంచుకుందాం!" సూటిగా ఆమె ముఖంలోకే చూస్తూ చెప్పాడు.

తుషార ముఖం మళ్లీ ఎర్రబడింది. అది దాచడం కోసమన్నట్టు చటుక్కున తల దించుకుంది.

ఆమె అందమైన రూపాన్ని చూస్తూ సగం పాలు తాగాడతను. మిగిలిన సగం తీసుకుని కుర్చీలోంచి లేచాడు.

అతని కదలికలు గమనిస్తున్న తుషారకి కంగారొచ్చింది. చటుక్కున తలెత్తి చూసింది.

విరూప్ పాలగ్లాసు ఆమె వైపు జాపాడు.

ఒక్క క్షణం..

ఆమె ముఖంలో సంశయం కదలాడింది. ఆ తర్వాత ఒక నిశ్చయం తళుక్కుమంది ఆమె కళ్లలో!

పూర్తిగా అతని చేతిని తాకుతూ పాల గ్లాసు అందుకోవాలనుకుంది.

అనుకుంటూనే అసంకల్పితంగా...అతన్ని తాకనయినా తాకకుండానే...చాలా జాగ్రత్తగా గ్లాసు తీసేసుకుంది.

తీసుకున్నాకా అనుకుంది..'అయ్యో!' అని.

అనుకుంటే మాత్రం? నరనరానా జీర్ణించుకుపోయిన కట్టుబాట్లు హఠాత్తుగా ఎక్కడికి పోతాయి?



## బాడీయే కాన్వాస్

"కాదేదీ కాన్వాసు కతీతం..." అన్నట్టుగా చైనాలో ఈమధ్య తమ శరీరాన్ని కాన్వాసుగా మార్చుకుని పెయింటింగ్స్ వేయించుకునే వారు ఎక్కువైపోయారు. ఫొటోలోని ఈ అమ్మాయి ...ంసైలోని ఓ ఆర్టిస్టు చేత వీపు, చేతులపై ...న కిస్నమైన పాప్ సింగర్స్, సినీ తారల బొమ్మ...ను వేయించుకుంటోంది చూడండి! వెర్రి ...యి విధాలంటే ఇదేనేమో!

"పాలెలా ఉన్నాయి?" ఆమె తాగడం పూర్తయ్యాక అడిగాడు.

"చాలా తియ్యగా ఉన్నాయి" చెప్పింది

అలా అంటున్నప్పుడు ఆమె చూపులు అప్రయత్నంగా అతని పెదవులమీద నిల్చిపోయాయి. ఆమె అంతరాల్లోని కోరిక ఆ విధంగా బయటపడింది.

"కానీ...నువ్వందులో పంచదార వేస్తేగా!" కొంటెగా నిజం గుర్తు చేశాడు.

"ఇంకా 'ఏదీ' జరగలేదు...అప్పుడే ఇంత పరధ్యానమా!" వెక్కిరించాడు.

తుషారకి పొరపాటు తెలిసి, నాలుక్కరుచుకుంది.

"ఇది పరధ్యానం కాదు..." బుంగమూతి పెట్టింది.

"మరి?" అతని అనుమానం.

"పరవశం" తలొంచుకుని చెప్పింది.

ఆమె పరిస్థితిని డీప్‌గా అబ్జర్వ్ చేస్తున్న అ ...కి తుషార పూర్తిగా తనకి అను కూలంగా ఉందని అర్థమైంది. అందుకే పొరప ...యదల్చాడు.

"నేను నిన్నోటి అడగాలనుకుంటున్నాను

"అడుగు"

"అడిగిన తర్వాత ఏమీ అనుకోకూడదు అన్నాడు.

ఆమె ఆలోచనలో పడింది.

ఏకాంతంలో ఓ అబ్బాయి ఓ అమ్మాయి... అలా అన్నాడంటే.... ఆ అడగ టంలో సంశయమూ, సందిగ్ధమూ, సంకోచ ...గా తొంగి చూస్తున్నాయంటే. ..అది ఖచ్చితంగా 'ఏదో' అనుకోదగ్గ విషయ... అనిపించింది. అయినా 'ఒద్దు' అనలేదామె.

"అడుగు" అంది గుండెల్ని చిక్కబట్టుక...

"ముద్దు కావాలి..." సూటిగా విషయం ...కి వచ్చేశాడు విరూప్.

అదిరిపడింది తుషార. అదురుతున్న గుం...ల్ని అదిమిపట్టి... చివ్వున తలెత్తి అతని ముఖంలోకి చూసింది.

అప్పటికే అతని కళ్ళలో 'కాంక్ష' ఎరుపుర...ంలో ప్రతిఫలిస్తోంది. ఇక సూటిగా చూడలేక తలదించుకుంది.

అతని సమక్షంలో అనుక్షణం బరువుగా ...రంగా కమ్ముకుంటున్న సిగ్గు తెరల్ని మోయడం ఆమెకి అసాధ్యమౌతోంది. ...పోరాటంలో తను ఓడిపోతుం దేమోనన్న భయం పట్టుకుంది.

"ఏవిటి మాట్లాడవు?" రెట్టించాడతను.

"ఏం మాట్లాడను?" అడుగుదామనుకు...ది. కానీ పెదవులు కదపలేకపో యింది.

"నువ్వడిగింది ఆషామాషీ విషయం కాద...కదా!" అందామనుకుంది. కానీ తలెత్తలేకపోయింది.

"ఏవిటీ? కోపమా!" రెండడుగులు ఆవె...పువేసి అడిగాడు.

కాదన్నట్టు కంగారుగా తల అటు తిప్పిం...

"పోనీ సిగ్గా!" ఆమెకి మరింత దగ్గరవు... అడిగాడు.

అవునని చెప్పలేకపోయింది.

అతని సామీప్యం ఆమెకి తెలుస్తూనే ఉంద... అయినా తలెత్తి అతని ముఖం లోకి చూడాలంటే చెప్పలేనంత జంకుగా ఉం...

"అయితే...ముద్దుమీద నీకూ ...డా మోజ...దన్నమాట!" మెల్లగా అన్నాడు. అలా అంటున్నప్పుడు అతని ఊపి...వేడిగా ఆమె నుదుటిని తాకింది. గబుక్కున తలెత్తి కంగారుగా అతని కళ్ళలోకి ...సింది.

ఆ అవకాశాన్ని అతను ఒదలదల్చుకోలేద... ఎత్తిన ఆమె ముఖాన్ని అలాగే అరచేతుల్లో బంధించాడు.

ఆ తొలిస్పర్శ...అందమైన చెలిస్పర్శ... ...ని నరాల్ని జివ్వుమనిపించింది. త్వరగా ఆమె తియ్యని పెదవుల్ని అందుకోమని మనసు తొందరపెడు తున్నా, అతను కంగారు పడలేదు.

తుషార ముఖంలోకి పరిశీలనగా చూశాడు.

సిగ్గుతో ఎర్రబడిన బుగ్గలు...

అదురుతున్న పెదాలు...

భయంతో రెపరెపలాడుతున్న కళ్ళు...

అతన్ని మరింత రెచ్చగొట్టాయి! ఇక ఆగలేకపోయాడు.

మెల్లగా అతను ఆమె ముఖం మీదికి వంగుతుంటే ...భయంతో, బిడియంగా కొంచెం వెనక్కి వంగిందామె.

అయినా అతను ఆగలేదు. ఆమె ఎర్రటి పెదవులమీద తన పెదవుల్ని ఆన్చాడు. అక్కడితో ముద్దు అయిపోయిందనుకుంది తుషార.

కానీ వ్యవహారం అక్కడే మొదలని గ్రహించేలోపు...

అతని చేతులు ఆమెని చుట్టూచుట్టుకుని గట్టిగా కౌగిట్లో బంధించాయి.

ఓ వైపుబిగుస్తున్న కౌగిలి.. మరోవైపు వేడిగా...వాడిగా.. పెదవులమీద అధిక మౌతున్న ఒత్తిడి...

ఆమెకి ఊపిరాడనివ్వకుండా చేస్తుంటే...ఉక్కిరిబిక్కిరయిపోతూ...అల్లాడి పోతూ ..ఆధారం కోసం...చటుక్కున చేతులు సాచి అతన్ని వాటేసుకుంది.

అతని బలిష్టమైన చేతులు...ఆమె నడుము చుట్టూ! ఆమె లేతీవెల్లాంటి చేతులు...అతని భుజాల చుట్టూ!

క్షణాలు గడిచిపోతున్నాయి.

మూడు నిమిషాలకి ముద్దు యుద్ధం ముగిసింది...అనేకంటే...ఆమే దానికి తెరవేసిందంటే బావుంటుంది.

"ఏం! బావుండలేదా?" ఆమె ముంగురుల్ని సవరిస్తూ అడిగాడతను.

"కాదు...భయంగా ఉంది" అతని మెడవంపులో ముఖాన్ని దాచుకుంటూ చెప్పింది.

"ఎందుకు భయం?"

"ముద్దుతో హద్దులు మర్చిపోతావేమోనని!" ఫ్రాంక్‌గా చెప్పేసింది.

"నువ్వెప్పుడూ ఇంతే! పరిచయమైన మూడేళ్ళ తర్వాత...ఇప్పటికి తొలి ముద్దు అయింది. అంటే మనం ఎంతగా 'వెనకబడి' ఉన్నామో చూడు అసలు మనలాంటి ప్రేమికులు ఎక్కడా ఉండరేమో!" చిరుకోపంగా అన్నాడతను. ఆ అనడంలో అసలైంది అందలేదన్న అసంతృప్తే అధికంగా ఉంది.

"నిజమే! మనలాంటి వాళ్ళు ఎక్కడా ఉండరు. ఉన్నారంటే వాళ్ళే నిజమైన ప్రేమికులు!"

"అంటే?"

"ప్రేమ వేరు. కామం వేరు. ప్రేమ మనసుని కోరుకుంటుంది. కామం శరీ రాన్ని కాంక్షిస్తుంది. శారీరక సంగమం కంటే మానసిక సంగమం చాలా గొప్పది. కానీ...ఈ రోజుల్లో సగానికి సగం పైగా, ప్రేమ ముసుగులో కామం రాజ్యం చేస్తోంది. అలాంటి వాళ్ళని చూసేనేమో మనం వెనకబడి ఉన్నామని నువ్వు అనుకుంటున్నది. అందరి సంగతీ మనకి అనవసరం! మనవరకూ మనం నిజాయితీగానే ఉందాం! కనీసం పెళ్ళయ్యేవరకూ! ఏమంటావ్!" అతని కళ్ళ ల్లోకి చూస్తూ అడిగింది తుషార.

అతను కాదనలేకపోయాడు.

ప్రేమ విషయంలో అంత స్థిరమైన అభిప్రాయాలున్న అమ్మాయితో విభే దించి కూడా ప్రయోజనం ఉండదు. కాదూ కూడదని గెలుపుకోసం ప్రయ త్నిస్తే ఇక ఆ ప్రేమ నిలవదు. ఆ విషయం అతనికి తెలుసు. అంతే కాదు...విరూప్‌కి తుషార కావాలి. ఆమె ప్రేమా కావాలి. అందుకే ....ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్టుగా మెల్లగా ఆమెని వదిలి అక్కణ్ణుంచీ వెళ్ళి పోయాడు.

'నిజమైన ప్రేమ ఎప్పుడూ నిజా యితీగానే ఉండాలనుకుంటుంది. మాది అలాంటి ప్రేమే!' వెనుదిరిగిన అతన్ని చూస్తూ గర్వంగా అనుకుంది తుషార.

★

